# కృష్ణారెడ్డి గారి ఏనుగు

కన్నడ మూలం

దివంగత పూర్ణచంద్ర తేజస్వి



తెలుగు అనువాదం

శాఖమూరు రామగోపాల్

# కృష్ణారెడ్డి గారి ఏనుగు

మూలం

దివంగత పూర్ణచంద్ర తేజస్వి

తెలుగు అనువాదం

శాఖమూరు రామగోపాల్

**అభిజాత్య కన్నడ-తెలుగు భాషా (అనువాద) సంశోధన కేంద్రం (రిజిష్టర్డ్)**

ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్

హైదరాబాద్ - 500 049. ఫోన్ : 040-65520386

మొబైల్: 9052563666కృష్ణారెడ్డి గారి ఏనుగు

మూలం : దివంగత పూర్ణచంద్ర తేజస్వి

అనువాదం : శాఖమూరు రామగోపాల్

ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21,

దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్

హైదరాబాద్ - 500 049.

ఫోన్ : 040-65520286

ధర : రూ. 100/-

ప్రథమ ముద్రణ

జనవరి, 2011

ప్రతులు : 1,000

**డి.టి.పి.**

చేగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

సెల్: 9989253506

**ప్రింటర్స్**

శ్రీ ఉదయ్ ప్రింటర్స్

నారాయణగూడ, విఠల్‌వాడి

హైదరాబాద్

ఫోన్ : 64511385, 23260110

**ప్రతులకు:**

శాఖమూరు రామగోపాల్

ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్,

మియాపూర్ పోస్ట్, హైదరాబాద్ - 49.

ఫోన్: 04065520286, మొబైల్:9052563666

**ప్రచురణ/పంపిణీదారులు :**

అభిజాత్య కన్నడ - తెలుగు భాషా (అనువాద) సంశోధన కేంద్రం (రిజిష్టర్డ్)

ఇం.నెం. 5-10, రోడ్ నెం. 21, దీప్తిశ్రీనగర్, మియాపూర్ పోస్ట్

హైదరాబాద్ - 500 049. సెల్ : 9052563666

# కథాక్రమం

తేట తెలుగులో కన్నడ కస్తూరి....6
అభిశంస....7
ఏరిన ముత్యాలు....9
నా మాట....12
కృష్ణారెడ్డి గారి ఏనుగు....15
ఒక రూపాయి....76
మాయదారి మనస్సులోని మర్మం....93
వ్యభిచారం....111
వరాహ పురాణం....136
కాంచన రథం....162
ఫలితం....179
పేగుబంధం....195
పగుళ్ళు....213
యాతన (హింస)....225
వదులుకోటం (తెంచుకోటం)....239
తాతగారి వారసత్వ పరువు మీద మనమడికి ఎంత నిద్రో!....248
ఆముదం త్రాగిన తాసీల్దారు....259
పాపం పిచ్చయ్య స్థితి....271
వైరాగ్యంలోని మహిమ....281

## తేట తెలుగులో కన్నడ కస్తూరి

దివంగత పూర్ణచంద్ర తేజస్వీగారు కన్నడంలో సహజసుందరంగా అందించిన కథలను సేకరించి వాటిని తెలుగువారికి అందించాలని అనువాదం చేసిన శ్రీ శాఖమూరు రామగోపాల్‌గారు అభినందనీయులు. అందులో పెద్ద కథ విలక్షణమైన కథగా ' కృష్ణారెడ్డిగారి ఏనుగు' ఉన్నందువలన ఆ కథ విలక్షణం వల్ల ఈ కథా సంపుటికి ఆ కథ పేరే పెట్టడం జరిగింది.

కథా వస్తువు ఇతరులదైనా, దానిని అభిరుచి ప్రధానంగా తెలుగులోకి, తీసుకువచ్చారు. రామగోపాల్‌గారి తెలుగు కన్నడభాషా కస్తూరిని అద్దుకొన్నది. అప్పుడప్పుడూ దాని గుబాళింపులు గిలిగింతలు పెడతాయి. ఈ కథా సంపుటిలో తెలుగు వారికి నచ్చే అనేక కథలున్నాయి. ' ఒక రూపాయి' , ' పేగుబంధం' , ' పాపం పిచ్చయ్య స్థితి' అందులో కొన్ని. కన్నడంలో 16 పర్యాయాలు ముద్రణ పొందిన ఈ రచనలు మూలంలోను అనువాదంలోను ఉత్కృష్టంగా రూపొందాయి. ఇంతకుముందు ' వాల్మీకి' ని అందించిన రామగోపాల్‌గారు అభినందనీయులు. నిజంగా చెప్పాలంటే తెలుగు సాహిత్యానికి అందించిన ఆభరణం ఈ కథల సంపుటి.

ఎల్లూరి శివారెడ్డి

ప్రధానకార్యదర్శి

ఆంధ్ర సారస్వత పరిషత్తు

హైదరాబాద్

## అభిశంస

' వాల్మీకి' అనువాద ఆత్మ చరిత్రను అనువదించిన శ్రీశాఖమూరు రామ్‌గోపాల్‌గారు ' కృష్ణారెడ్డిగారి ఏనుగు' అనే పేరుతో కన్నడభాషలోని కొన్ని మంచి కథలను తెలుగులోకి అనువాదం చేసి సంకలనం చేశారు. ఈ అనువాదం చదువుతూ ఉంటే రామ్‌గోపాల్‌గారికి తెలుగు, కన్నడ భాష రెండింటిలో సమానమైన అధికారం ఉన్నదన్న విషయం స్పష్టమవుతున్నది.

మూలరచనలోని భావాన్ని, అర్థాన్ని, అందాన్ని చెడగొట్టకుండా రామ్‌గోపాల్‌గారు ఈ రచనలను తెలుగు పాఠకులకు చక్కగా అందించారు. పాఠకులు ఈ అనువాద కథా సంకలనాన్ని చదవడం ప్రారంభిస్తే, ఏకబిగిన చదివించే శైలి రచయిత సొంతమని ఈ పుస్తకం తెలియచేస్తున్నది.

కన్నడభాషకు భారతావనిలో ఒక విశిష్టస్థానముంది. ఏడుగురు వ్యక్తులు ఒక భాష నుంచి జ్ఞానపీఠ ప్రశస్తి పురస్కారంను పొందిన సౌభాగ్యం కన్నడభాషకే దక్కింది. తనను తను పరిరక్షించుకోవడానికి, తను సరిహద్దు రాష్ట్రాలలోని తెలుగు, తమిళం, మళయాళం, మరాఠి భాషల ప్రభావం నుంచి బయట పడేందుకు ఎంతగానో శ్రమించాల్సి వస్తుంది. అంతేగాకుండా తనలోనే దాగిన ఇంగ్లీష్, తుళు, కొడవ, బ్యారి, కొంకణి, ఉర్దూ భాషల దాడి నుంచి అది (కన్నడం) తనని తను రక్షించుకోవడానికి ఎంతగానో శ్రమపడుతూ తద్వారా తన శక్తి సామర్థ్యాన్ని మరింతగా పరిపుష్టి చేసుకొంటున్నది.

' కృష్ణారెడ్డిగారి ఏనుగు' సంకలనంలోని కథల విషయానికి వస్తే ఇందులోని కథలు కాలాతీత రచనలు అని చెప్పవచ్చు. ఈ కథలలోని పాత్రలు, పాత్రలలోని జీవితాలు, వారి వ్యక్తిత్వాల వర్ణన గ్రామీణ ప్రాంతాలలోని సొగసులలో మమేకమై సహజత్వాన్ని సంతరించుకున్నాయి.

తెలుగు పాఠకులు ఈ కథలను చదివి ఆస్వాదించి రామ్‌గోపాల్ వంటి అనువాద రచయితలకు ఆలంబనగా నిలుస్తారని ఆశిస్తాను.

**ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్**

**అధ్యక్షులు**

**ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమి,**

**హైదరాబాదు.**

## ఏరిన ముత్యాలు

సాధారణంగా కనబడే శ్రీ శాఖమూరు రామగోపాల్ అసాధారణమైన పనులను చేస్తుంటారు అని చెప్పేందుకు దోహదపడే' కృష్ణారెడ్డిగారి ఏనుగు' అనే శిరోనామంతో పాఠకుల ముందుకు వస్తున్న ఈ పుస్తకం ఒక అక్షర సాక్ష్యంగా మనముందు నిలబడుతది. రామగోపాల్ ఎంతో ఇష్టంగా కన్నడ కథా సాహిత్యంలోని కొన్ని గొప్ప కథల్ని ఎన్నుకొని వాటిని తెలుగులోకి అనువదించారు.

పూర్ణచంద్ర తేజస్వి, శాంతరస, నాగమంగల కృష్ణమూర్తి, కూదవళ్ళి అశ్వత్థ నారాయణరావ్, కుం. వీరభద్రప్ప, ఆర్.టి. శరణ్, ఎస్. తమ్మాజిరావ్, కె. సత్యనారాయణ, హెచ్. రమేష్ కెదిలాయ, ఎ.ఆర్. కృష్ణ శాస్త్రి, గోరూరు రామస్వామి అయ్యంగార్, కు.వెం.పు మొదలైన కథకులు తమ విశిష్ట రచనల ద్వారా కన్నడ కథా సాహిత్యాన్ని పరిపుష్టం చేసిన కథకులని ప్రత్యేకించి నేను చెప్పాల్సిన పని లేదు. వీరి కథలు చదివితే ఆ విషయం పాఠకులైన మీకే బోధపడుతది.

అనువాదం అంటేనే కష్టంతో కూడుకున్న పని. ఎందుకంటే అనువాదం చేసే వ్యక్తికి అటు మూల భాష (కన్నడం); ఇటు లక్ష్య భాష (తెలుగు)... ఈ రెండిటికి సంబంధించిన సమగ్ర పరిజ్ఞానం ఎంతో ఉండాలి. ప్రత్యేకించి కల్పనా సాహిత్య సంబంధమైన నవలల్ని, కథల్ని (కథానికల్ని) అనువాదం చేయడం అంత సులువైన పనేమీ కాదు. పాత్రల స్వభావాలు, పాత్రల అంతరంగాలు, సంభాషణల లోతు, నేపథ్యాల మూలాలు, కంఠస్వరాల అంతరార్థాలు, రచయితల ఉద్దేశం, రచయిత ప్రాపంచిక దృక్పథం మొదలైన అనేక అంశాలు మూలభాషలో లాగనే లక్ష్యభాషలోకి రావాలి. రచయిత హృదయ ఆవిష్కరణ జరగాలి. అప్పుడే అది మంచి అనువాదం అన్పించుకొంటది. అందువల్లే ఒక భాషలో ఎన్నో అనువాదాలు వస్తున్నా కొన్ని

మాత్రమే కలకాలం గుర్తుంటాయి. అలా గుర్తుండి పోయే అనువాదాలలో ఒకటిగా రామగోపాల్‌గారి ' కృష్ణారెడ్డి గారి ఏనుగు' అనే శీరోనామంతో ఉన్న ఈ అనువాద కన్నడ కథామాలిక చిరస్థాయిగా నిలుస్తదని నా వ్యక్తిగత అభిప్రాయం. రామగోపాల్ తెలంగాణా, రాయలసీమలకు సరిహద్దుగా ఉండే కర్నాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో కొద్ది కాలం వ్యవసాయం చేయటం వలన, తన మాతృభాష కన్నడం గాకపోయినా కన్నడం నేర్చుకొని, ఆ భాషలోని మాధుర్యాన్ని ఒడిసి పట్టుకొని, దివంగతురాలైన తన తల్లి ఋణం తీర్చుకోడానికి అన్నట్లు ఇప్పుడెంతో శ్రమ కోర్చి, నిస్వార్థంగా నిరాపేక్షతో కన్నడ నగమేరు ధీరులైన కథకుల కథల్ని మనకు అనువదించి అందించడం వెనుక అతనికి సాహిత్యం పట్ల ఉన్న అభిరుచి, మమకారం, గౌరవం ఎలాంటిదో తెలుస్తుంది.

రామగోపాల్ సాదాసీదాగా నిరాడంబరంగా కన్పించినా ఎంతో లోతైన అవగాహన, పరిశీలన, విషయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి. అనువాద క్రీడను దైవంగా భావించే వ్యక్తి. పట్టు వదలని విక్రమార్కుడి లాంటి వ్యక్తి. ఈ మాట (వాక్యం) ఎందుకు చెపుతున్నానంటే - వైయక్తిక కారణాలవల్ల గత నాలుగేళ్ళుగా సృజనాత్మక సాహిత్యం వైపు కన్నెత్తి చూడలేకపోయిన నన్ను మళ్ళీ అటువైపుకు ఓర్పుతో నేర్పుతో మళ్ళించిన వ్యక్తి రామగోపాలే!

నా స్వంత విషయం ఇక్కడొక మాటగా చెప్పాలి. కన్నడ భాషా పత్రికలు కథల్ని ఎంతగానో గౌరవిస్తాయి. నేను రాసిన ఊరి మద్దిస్తం, మహా విద్వాంసుడు... ' పంచాయితీ' ' నాదస్వరం' అనే పేర్లతో దిన పత్రికైన కన్నడ ప్రభలో ప్రచురించబడినవి. సుప్రసిద్ధ కథకుడు మరియు నవలా రచయితైన కుం. వీరభద్రప్పగారు నా కథల్ని కన్నడంలోకి అనువదించారు. అవి ' కథా కావ్యం' అనే పేరుతో కన్నడ ప్రభలో అచ్చయిన విధానం చూస్తే మనస్సు ఎంతగానో

ఉప్పొంగిపోయింది. కన్నడ ప్రభలో ఆ శీర్షిక క్రింద కథ తప్పితే మరేమి ఉండదు. మనకు లాగా గజ్జి తామర మందుల ప్రకటనల మధ్య కథను ప్రచురించకపోవడం ఎంత అదృష్టం రచయితలకు!

రామగోపాల్ అనువాదం చేసిన ప్రతి కథా ఒక ఏరిన ముత్యం లాంటిది. ప్రతి కథలోనూ దేని ప్రత్యేకత దానిదిగానే ఉంది. ప్రతి కథలో కన్నడ మట్టి వాసన కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. తనది యథాతథ అనువాదం అని రామగోపాల్ చెపుతున్నా ఈ కథల్ని చదువుతుంటే కన్నడ కస్తూరి అనే నానుడి పదే పదే గుర్తుకొస్తుంది. తప్పక ఈ కథలు తెలుగు పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేస్తాయి. వాళ్ళ భావ సంస్కారాలలో మార్పును తెస్తాయి. ఆలోచనలలో, అవగాహనలలో మార్పును తెస్తాయి. సాహిత్యానికి ఇంతకంటే గొప్ప ప్రయోజనం ఏముంటుంది.

ఇరుగు పొరుగు మనుషులతో సంబంధాలు తెగిపోతున్న ఈ రోజులలో ఇలాగైనా (అనువాదాల రూపంలో) ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య భిన్న భాషా సంస్కృతుల మధ్య కల్సియుండాల్సిన గొప్ప అనుబంధాల్ని పెంపొందించుకుందాం భారతీయులలాగ.

చివరిగా ఒక మాట సుమా.... శ్రీ శాఖమూరు రామగోపాల్ మనకు కన్నడిగులకు మధ్య ఒక వారధిలా నిలబడి, ముమ్ముందు మరిన్ని మంచి కథల్ని అనువదించి, అందించి మనందరి మన్ననలకు పాత్రుడవుతాడని ఆశిద్దాం.... ఈ కథల్ని ఆదరిద్దాం.....!

**ఆచార్య తుమ్మల రామకృష్ణ**

తెలుగు శాఖ, మానవీయ శాస్త్రాల విభాగం

హైద్రాబాద్ విశ్వవిద్యాలయం, సెంట్రల్ యూనివర్సిటీ పోస్టు

హైద్రాబాద్-46

23-05-2009

## నా మాట

కొన్ని దశాబ్దాల క్రితం, ఎం.ఏ. పాసైన మీదట నేను(కర్నాటకలోని రాయచూరు జిల్లాలో మాకు ఉమ్మడిగా వారసత్వ వ్యవసాయ భూములున్నందున) మేనేజ్మెంట్ ట్రైనీ లాగ వ్యవసాయం చేసినప్పుడు నా మాతృభాష గాని దాన్ని (కన్నడంను) పట్టుదలతో దివంగతురాలైన నా మాతృమూర్తి అభిలాషతో నేర్చుకొన్నాను.

ఆ మీదట ఈ భాగ్యనగరంకు రావటం, ఇక్కడే నివసిస్తుండటం, ఏదైనా సంఘ కార్యాన్ని చేయాలనే సత్సంకల్పంతో ఇంటి నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వాచనాలయం, సిటీ సెంట్రల్ లైబ్రరి, కర్నాటక సాహిత్య మందిరం మొదలైన చోట్లకు వెళ్ళినపుడు ఈ కథలను కనుగొని వాట్ని తెలుగులోకి అనువదించాను. కొన్ని కథలు కన్నడప్రభ దినపత్రిక నుంచి సేకరించాను.

మన గ్రామీణ తెలుగు లోగిళ్ళలో దేవతామూర్తుల పటాలు కొలువైనట్లుగా, **గ్రామీణ కన్నడిగుల ఇళ్ళలో దేవతామూర్తుల పటాల చెంతనే దిగ్గజాలైన సాహితీమూర్తుల చిత్ర పటాలు చేరికొనియున్న విశిష్టతను** మరియు నా మాతృమూర్తి కు.వెం.పు గార్ని; వారి కుమారుడైన పూర్ణచంద్ర తేజస్వి గార్ని....వారి ఘనతలను పదే పదే చెపుతుండటంతో వారి రచనల వెతుకులాటలో (ఈ భాగ్యనగరంలో) నేను నిమగ్నమవ్వగా ' కృష్ణారెడ్డిగారి ఏనుగు' మరియు ' వైరాగ్యంలోని మహిమ' కథలను కనుగొని వాటికి జతగా ఇతర రచయితల కథలను జమచేసి ఒక పుస్తకంగా ఇప్పుడు నేను మీ ముందు ఉంచుతున్నాను.

కెలస ఎల్లద బడగి ఏనో కెత్తిద (పనిలేని వడ్రంగి ఏదో చెక్కాడు – ಕೆಲಸ ಇಲ್ಲದ ಬಡಗಿ ಏನೋ ಕೆತ್ತಿದ) అని నన్ను, నా ఈ అనువాద చర్యను అపహాస్యం చేసిన వారికి సమాధానంగా ఈ పుస్తకంను మీ ముందుకు తెస్తున్నాను.

ముందుమాటను వ్రాయించుకొనే సందర్భంలో ఎందరో ప్రఖ్యాత తెలుగు రచయితలను కల్వటం నా అదృష్టంగానే భావిస్తాను.

ఎనగింత కిరియరిల్ల.... శివభక్తరగింత హిరియరిల్ల (నాకన్నా చిన్నోళ్ళులేరు... శివభక్తులకన్నా పెద్దోళ్ళు లేరు – ಎನಗಿಂತ ಕಿರಿಯರಿಲ್ಲ ... ಶಿವಭಕ್ತರಗಿಂತ ಹಿರಿಯರಿಲ್ಲ) అనే వచన సూక్తి నుంచి ఈ పుస్తకంకు ముందు మాటను రాసిన **ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య తుమ్మల రామకృష్ణ** గార్లకు నేను చిరఋణి అవుతాను.

డి.టి.పి.ని చేసిన......

ముఖ చిత్రం గీసిన....

పుస్తకంను ముద్రించిన....

మరియు నా తిరుగాట (రోజుకు 60 కి.మీ) భారంలోని అసహనంను వెళ్ళగ్రక్కితే, సహించుకొంటూ చేయూతనిచ్చిన నా పరివారంలోని ప్రమీళలైన నా అర్ధాంగి వనజారామగోపాల్‌కు, నా పుత్రికలైన కుమారి దివ్యరాణి, దీపరాణి, దేవకిరాణిలకు కృతజ్ఞతల్ని తెలియజేసుకొంటూ

మాతు బెళ్ళి మౌన బంగార (మాటేమో రజితం, మౌనమేమో బంగారం - ಮಾತು ಬೆಳ್ಳಿ ಬಂಗಾರ) అనే /జానపద మాటను స్ఫురణకు తెచ్చుకొంటూ...

నా ఈ పుస్తకాన్ని మా నాయనమ్మ-తాతగారు అయిన కీర్తి శేషులు శ్రీమతి శాఖమూరు రామలక్ష్మమ్మ.... అప్పయ్యగార్ల స్మరణకు అంకితమిస్తూ...

కైమోడ్పులతో

ఇంతియే

తమ విధేయుడైన

**శాఖమూరు రామగోపాల్**

ఫోన్ నెం. 040 - 65520286

22-02-2010

మొబైల్ 9052563666

## కృష్ణారెడ్డి గారి ఏనుగు

1

పాతబడిపోయిన నా ఫోర్డ్ జీప్‌లోని గేర్ బాక్స్ అప్పుడప్పుడు రిపేరుకు వస్తూ నాకు కష్టాల్ని ఇస్తూనే ఉంది. దాన్ని నేను ఎన్నోసార్లు రిపేరు చేసేదాన్ని చూసిన కొంతమంది "పాత మిలటరి జీపుల నుదుటిరాతే ఇంత; దాని గేర్ బాక్స్‌ను తీసేసి కొత్త మోడల్‌లోని విల్లీస్ జీప్ గేర్ బాక్స్‌ను జోడించండి" అని సలహాలను ఇస్తుండేవారు. అయితే నాకు ఈ పురాతన కాలంలోని జీపుకు చెందిన పాత భాగాలను తీసేసి దాని ఒరిజినాలిటీని పాడుచేసేది సరైనదిగా అన్పించలేదు. నా ఈ ఒరిజినాలిటిని ఉంచే ప్రయత్నాల మూలాన నెలకొకసారి జీపు అడుగు భాగంలో ఉండే గేర్ బాక్స్‌ను విప్పి రిపేరు చేసే పని ఖాయమైంది.

ఆ రోజు జీపు అడుగు భాగాన గేర్ బాక్స్ రిపేరులో నేను నిమగ్నమైయున్నప్పుడు, రెండు ఖాకీ ప్యాంటుల కాళ్ళు నా దగ్గరకు వచ్చేది కనబడింది. నాకు పోలీస్‌డిపార్ట్‌మెంట్ తక్షణమే జ్ఞాపకంకు వచ్చి భయాన్ని చెందినా, ఆ వచ్చినోళ్ళ కాళ్ళకు బూట్లు లేనందుచేత, వేరే డిపార్ట్‌మెంట్‌కు చెందినోళ్ళవ్వచ్చని భావిస్తూ బోల్టులను విప్పసాగా. వచ్చినోడు నేను జీపు అడుగు భాగాన ఉన్నందుచేత అతనొచ్చినదాన్ని గమనించలేదేమోనని తలంచుతూ ఒకట్రెండు సార్లు దగ్గాడు.

మా ప్రాంతంలో దగ్గు అనేది కాలింగ్ బెల్ లాగ ఇంటివద్ద ఎవరూ కళ్ళకు కనబడకపోతే, దగ్గి క్యాకరించి సప్పుళ్ళను చేస్తూ ఆ వచ్చినోళ్ళు తమ ఉనికిని తెలియజేస్తారు. బహుశః భాషను ఉపయోగించి పిలవాలని అనుకొంటే కొన్ని కష్టాలు ఎదురౌతవేమో. ఇంట్లో వాళ్ళ పేర్లు ఏమిటి?

పేరుతోనే పిలవొచ్చా? స్వామి అని సంబోధించాలా? సార్ అనాలా? బహువచనం ఉపయోగించాలా? ఏకవచనంతో పిలవొచ్చా? ఇలాగున భాషను ఉపయోగించి పిలవాలంటే ఎన్నో అడ్డంకుల్ని ఎదురించాల్సి వస్తుంది. దానికి విరుగుడుగా ఒకట్రెండుసార్లు దగ్గితే ఈ సమస్త కష్టాలు ఉండవు కదా! అందుచేతనే వచ్చినోడు ఒకట్రెండు సార్లు దగ్గాడు.

"ఎవరయ్యా నువ్వు? " అని అడిగా

"నేను స్వామి"

"నేనంటే ఎవరయ్యా? నాకు ఇక్కడ నీ కాళ్ళు మాత్రమే కనబడుతున్నవి"

"నేను లైన్‌మ్యాన్ స్వామీ"

"ఎవరు లైన్ మ్యాన్ తిప్పణ్ణేనా? "

"థు థూ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ కాదండి. నేను కరెంటోడ్ని. లైన్‌మ్యాన్ దుర్గప్పనండి"

"అదెందుకు టెలిఫోన్ డిపార్ట్‌మెంటోళ్ళను థుథూ అంటావు? వాళ్ళను చూస్తే నీకు సహించదా? ఇద్దరి డ్యూటీ స్తంభాల్ని ఎక్కేదేకదా? "

"అదొక నెత్తినొప్పి డిపార్ట్‌మెంట్ సార్. మా తీగల దగ్గరకు మీ తీగల్ని తేకండి, టెలిఫోన్ గొరగొర అంటది.... అలా ఇలా అంటూ రోజూ మాతో తగాదా పడ్తూనే ఉంటారు"

నేను జీపు అడుగు భాగాన్నుంచి బయటకు వచ్చా. దుర్గప్ప తన చేతిలో కటింగ్ ప్లేయర్, తీగల చుట్టను పట్టుకొని నిలబడ్డాడు.

"ఏంటయ్యా.... ఏంటి విషయం? " అని అడిగా

“విషయం ఏమి లేదండి”

“మరెందుకు వచ్చావు? ”

“ఊరికే వచ్చా ఇలాగున” అన్నాడు దుర్గప్ప.

అతని మాటలను వింటే పనేమి లేకనే ఖాళీగా ఉన్నందుచేత ఇక్కడి వరకూ వచ్చాడనే అర్థం కలుగుతుంది. అలాగైతే ఏదో ఇనామునో లేక చందా వసూలుకో, అదీ కాకపోతే ఇంటి అవసరానికని కాఫీ గింజలనో, యాలక్కి (ఇలాచి)నో అడిగేందుకు ఈ రీతిగా పీఠికను వేస్తున్నాడని ఊహించసాగా. మా దగ్గర ఇదొక పెద్ద నెత్తినొప్పి. వచ్చినోళ్ళు వచ్చిన పని ఏమిటనేది జటాపటంగా చెప్పేది లేదు కదా! మా మూడ్ (స్వభావం) ఎలాగుందోనని లెక్కవేస్తూ, చెప్పాలో వద్దో అని నిర్ధారించుకొంటూ, అది ఇదీ మాట్లాడుతూ నించొంటారు. మేమే నానా విధాలుగా వాళ్ళను అడగికొని వాళ్ళ నోటిని విప్పాలి. అంతవరకూ వాళ్ళు వచ్చిందానికి సంబంధం లేని విషయాలను మాట్లాడుతూ అన్యమనస్కులై నించోనే ఉంటారు లేండి. నాకు ఇదంతా సహించుకొనే ఓర్పు ఉండేది లేదు.

“ఎందుకని ఇక్కడి వరకూ వచ్చావు ఇలాగున? వచ్చిన విషయం ఏమిటని తొందరగా చెప్పు మహానుభావా! నీ దగ్గర మాట్లాడుతూ నించోటానికి నాకు ఖాళీనే లేదు” అంటూ అసహనమైన ధ్వనితో చెప్పాను.

“ఏమి లేదండి..... కొంచం గొడ్డలి ఉంటే ఇవ్వండి స్వామి”

“ఓస్.... అంతేనా! మరెందుకు ఏమిలేదని చెప్పావు? ”

“ఇదేమి పెద్ద విషయమా చెప్పేందుకు.... సార్”

"కరెంట్ పనికి గొడ్డలెందుకు? "

"ఒక చెట్టు విరిగి తీగల మీద పడింది సార్... దాన్ని కొట్టి లైను క్లియర్ చేయాలి....ఆ దరిద్ర కృష్ణారెడ్డి గారి ఏనుగు చేసిన పనే అయ్యుండొచ్చు... చెట్టు చెంతనే దాని లద్ది (పెంట) పడియుంది. చెట్టు ఆకుల్ని తినేందుకు వెళ్ళి, కొమ్మల్నే విరగొట్టింది".

"అది ఎలాగున ఏనుగే చేసిన పనే అని అనగలవు. తీగల మీద నుంచి కొమ్మల్ని లాగితే దాన్కి కరెంట్షాక్ కొట్టి చనిపోతది కదా? "

"మరింకేంటి.... దాన్దే ఆ పని. ఆ చెట్టు క్రింద తట్ట బుట్టంత పడియుంది దానిపెంట. ఆదివారం రిపేరు పనులకని లైనును ఆపుచేస్తాము. లైను చార్జ్‌లో ఉండుంటే ఈపాటికది భస్మమైయుండేది. కిలాడి ముండ ఆ ఏనుగు. నేను ఉదయాన్నుంచి నాలుగైదు సార్లు చార్జ్ చేసా. ఏమి చేసినా ఫీజు నిల్వటలేదు. లైను ట్రబుల్‌లో ఉందని తీగల వెంబడే చూసుకొంటూ వచ్చాను. శివనాయుడి గారి సామిల్ దగ్గర కొమ్మ ఒకటి లైను మీద పడియుంది."

"గొడ్డల్ని అటక మీద (మచ్చు మీద) వేసాము దుర్గప్పా. నువ్వే ఎక్కి వెతుక్కోని తీసుకెళ్ళు" అని చెప్పి మరలా నేను జీపు అడుగు భాగంకు చొరబడ్డాను. దుర్గప్ప అటకెక్కి దడబడ సప్పుళ్ళును చేస్తూ గొడ్డల్ని వెతికాడు. కొంచంసేపు అయిన తర్వాత గొడ్డలి దొరికిందని చెప్పి దాన్ని తీసుకొని వెళ్ళిపోయాడు.

దుర్గప్ప గొడ్డలిని తీసుకొని నిర్గమించిన తర్వాత మరలా రానేలేదు. మూడు నాలుగు రోజులు గడిచినా దుర్గప్పడి జాడేలేదు. గొడ్డలి సంగతి అంతే ఇక.

ఆ గొడ్డల్లైనా అబద్ధాల్ని చెప్పి దోచుకొని పోయేంతగా అదెంతో అమూల్యమైనదేమి కాదులే. చెఱువు పనికని వచ్చిన వడ్డెరలు మట్టిని తోడేటప్పుడు (తవ్వేటప్పుడు) అడ్డుపడే వేర్లను

కొట్టేందుకని నా గొడ్డల్ని తీసుకొని, రాళ్ళను మట్టిని వేరే వేరేగా చూడకనే ఎర్రి ఎర్రిగా ఆ గొడ్డల్ని వాడి దాని అంచు ఎక్కడ, తల భాగం ఎక్కడ అనేది తెల్వనట్లుగా

మొండిదానిగా పాడుచేసారు. ఇప్పుడు దాన్ని సుత్తిగా పిలవొచ్చు. దాన్తో దుర్గప్ప ఏ విధంగా చెట్టును నరుకుతాడో తెల్వదు కదా! ఏమైనా కానీ... దాన్నే అతను వెతికి తీసుకొని వెళ్ళినందున మొండు గొడ్డల్ని ఇచ్చానని నన్ను అతను దూషించేది లేదులే. దాన్ని అతను అకస్మాత్తుగా దొంగిలించినా నాకేమి గొడ్డలి పోయిందనేది దుఃఖాన్ని కలుగజేయదులే. అందుచేత నేను దుర్గప్పను వెతికి గొడ్డల్ని వసూలు చేసుకొనే గొడవకు వెళ్ళనే లేదు.

అలాగైతే దుర్గప్ప గొడ్డల్ని తీసుకొని ఎక్కడికి వెళ్ళాడు? ఆలోచిస్తుండగా నాకు అతను కృష్ణారెడ్డిగారి ఏనుగును దూషించింది జ్ఞాపకానికి రాసాగింది.

2

కృష్ణారెడ్డి గారి ఏనుగు అడవి నుంచి పట్టుకొని వచ్చి ట్రైనింగ్ ఇప్పించిన ఏనుగైతే కాదులే. పర్వత ప్రాంతంలో క్రిందనున్న గూళూరు మఠంలోని ఏనుగుకు చెందిన సంతతిలోనిదే కృష్ణారెడ్డిగారి దగ్గరున్న ఏనుగు అది! అది పుట్టింది, పెరిగింది అంతా ఊరిలోని జనాల నడుమే. అందుచేత దానికి అడవి గురించి కాని, అడవిలో ఉండేటి ఇతర అడవి ఏనుగుల మీద కాని ఏమి తెలిచింది లేదనేది కనబడుతుండేది మాకు. ఆ ఏనుగు ' మూడిగెరె' పట్టణంలో ఎంతగా కల్సిపోయిందంటే ఊర్లోని పశువుల రీతిగానే ఏ విధమైన సంకెళ్ళు, ఇనుప గొలుసులు లేకుండానే పట్టణంలో తిరుగుతుండేది. స్కూల్ పిల్లలు దాని దగ్గరకు వచ్చేందుకు బెదురుతున్నా వాళ్ళు దూరం నుంచే ' గౌరి' అంటూ కేకల్ని పెట్టే చాలు తొండాన్ని ఎత్తి నమస్కారాన్ని చేస్తుండేది. దారి అంచున డబ్బా పెట్టెల అంగడోళ్ళు మిగిలిపోయిన అరటి పండ్ల

గెలలను, పాడైన ఇతర ఫలాలను దానికిచ్చేందుకు నిల్వ చేసుకొనేవారు. ఈ ఏనుగు ఖచ్చితంగా అన్ని డబ్బా పెట్టెల అంగళ్ళ వద్దకు వెళ్ళి వాటన్నిట్నీ తొండంతో తీసుకొని తింటుండేది.

మఠంకు పీఠాధీశుడైన జగద్గురువును జనం అడ్డ పల్లకిలో తమ తమ భుజాల మీద పెట్టుకొని మోయటం చేయసాగినందున, ఏనుగుకు జగద్గురువును మోసేపని తప్పిపోయింది. అందుచేత నిరుపయుక్తంగా ఉన్న ఈ ఏనుగును, దాని కన్నా ముఖ్యంగా దాని మావుటోడ్ని బయటకు సాగనంపి చేతుల్నీ దులుపుకొనేందుకు మఠంవాళ్ళు ప్రయత్నాలను చేయసాగారు. మావుటోడైన వేలాయుధంను సాకేది, ఆ ఏనుగును సాకేదానికన్నా ఎంతో కష్టదాయకంగా ఉండేది మఠం వాళ్ళకు. ఇరవై నాలుగు గంటలూ సురాపానంతో ఉండేటి ఈ మావుటోడు, మఠంలోని సాత్త్విక వాతావరణంకు పెద్ద

తలనొప్పిగా అయ్యాడు. అతడి దుర్నడతను చీదరించుకొని ఒకసారి అతడ్ని బయటకు గెంటివేయగా ఏనుగు అనేక దినాల వరకూ ఎవరి మాటలను వినకనే తిండి తినటమే ఆపేసింది. చివరికి ఏనుగు ఉండేంతవరకూ తన అనివార్యతను తెలుసుకొన్న ఆ మావుటి, మఠానికి ఇంకా అధికంగా కిరికిరి ఇవ్వనారంభించాడు. ఇదంతా ఎంతో వెనుకటి సుద్ది. ఏనుగు మా పట్టణమైన మూడిగెరెకు చేరేముందు నడిచింది ఈ సుద్ది.

'చార్మాడిఘాట్' దగ్గర దట్టమైన అడవిని సర్కారోళ్ళు విమ్‌కొ (ఇ| ఖుఖ్బుం) కంపెనీకి అగ్గి పుల్లల్ని చేసుకొనేందుకని కాంట్రాక్ట్‌ను ఇచ్చారు. చార్మాడిఘాట్ లోయలలోని పాతాళంలో ఉన్న వృక్షాలను లారీల దారికి తెచ్చేందుకు ఏనుగులు లేకుండా మరి దేనితోనూ ఆ రవాణా సాధ్యంలేదు కదా! కేరళ నుంచి ఏనుగులను బాడుగకని తీసుకొచ్చేదాన్ని యోచించుతున్న విమ్‌కొ కంపెని వాళ్ళ వద్ద కృష్ణారెడ్డి ఆ ఏనుగుల పనిని తనకే కాంట్రాక్ట్ ఇవ్వమని అడిగాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=144**